# ప్రపంచాన్ని కుదిపేస్తున్న ప్రధాన ప్రజా సమస్యలు

ప్రతి ప్రయాణం ఒక అడుగుతోనే మె?దలవుతుంది. ప్రపంచవ్యాప్తంగా 106 ఏండ్ల క్రితం అమెరికాలో ఒక వ్యక్తి (మెల్విన్ జోన్స్) చొరవతో ఏర్పడిన ఒక లయన్స్ క్లబ్ నేడు అత్యంత పెద్ద స్వచ్ఛంద సంస్థగా విశ్వవ్యాప్తమవుతూ 'లయన్స్ ఇంటర్నేషనల్'గా విస్తరించింది. 210కి పైగా దేశాల్లో దాదాపు 50 వేలకు పైగా లయన్స్ క్లబ్బులతో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను అవసరార్థులకు అందిస్తు 14 లక్షలకు పైగా సేవకులు పని చేస్తున్నారు. ప్రపంచ నలుమూలల విస్తరించిన అంతర్జాతీయ సేవా సింహాలు (లయన్స్ ఇంటర్నేషనల్) 'వి సర్వ్' అనే నినాదంతో సేవలను అందిస్తూనే ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న ఐదు ముఖ్య సమస్యలను గుర్తించి సమాధానాలు వెతికేందుకు, వాటి దుష్ప్రభాలను తగ్గించడానికి వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ తమ వంతు బాధ్యతలను స్వచ్ఛందంగా నిర్వహించడం హర్షదాయకం. మానవాళి సంతోషమయ సుఖ జీవనానికి అనేక అంశాలు సంబంధాన్ని ఉంటాయి. సూక్ష్మస్థాయిలో వివిధ దేశాలు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను పరిశోధనాత్మక అధ్యయనం చేసిన అంతర్జాతీయ లయన్స్ సంస్థ ఐదు ప్రధాన ప్రజా సమస్యలను (గ్లోబల్ కాజెస్) గుర్తించారు. ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న మధుమేహం లేదా డయాబెటిస్, దృష్టి దోషం (విజన్), ఆకలి (హంగర్), పర్యావరణం (ఎన్విరాన్‌మెంట్), పిల్లల కాన్సర్ ( చైల్డ్‌వుడ్ కాన్సర్) సంబంధ సమస్యలను తగ్గించడానికి అనేక మానవీయ సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు.

మధుమేహం (డయాబెటిస్):

ప్రపంచవ్యాప్తంగా మధుమేహం మహా విపత్తుగా మానవాళిని పట్టి పీడిస్తున్నది. పురుషులు, మహిళలతో పాటు పిల్లల్ని కూడా వదలకుండా తీవ్రంగా వేదిస్తున్న ప్రమాదకర రుగ్మతగా డయాబెటిస్ గుర్తించబడింది. మధుమేహ రుగ్మతతో గుండె, రక్తనాళాలు, నేత్రాలు, మూత్రపిండాలు (కిడ్నీస్), నరాలు, దంతాలు మె?దలుగు పలు శరీర అవయవాలు దుష్ప్రభావాలకు నోనవుతూ ప్రాణాపాయం కూడా జరుగుతుంది. అభివృద్ధి చెందిన అధిక ఆదాయ దేశాల్లో మధుమేహం కారణంగా హృద్రోగాలు, అంధత్వం, కిడ్నీ ఫెయిల్యూర్, కాళ్లు చేతులను కోల్పోవడం అనుభవంలోకి వస్తున్నాయి. 1980లో 10.8 కోట్ల ప్రపంచ మానవాళి మధుమేహంతో బాధపడుతుండగా, 2021లో 53.7 కోట్ల డయాబెటిస్ అనుభవిస్తున్న జనం ఉన్నారు. మధుమేహ రుగ్మత 2030 నాటికి 64.3 కోట్లు, 2045 నాటికి 78.3 కోట్లకు పెరవచ్చని అంచనా వేస్తున్నారు. మధుమేహం కలిగిన ప్రతి నలుగురిలో ముగ్గురు అల్పాదాయ, మధ్య ఆదాయ దేశాలకు చెందిన వారే అని తెలుస్తున్నది. చైనాలో అత్యధికంగా 14.1 కోట్లు, ఇండియాలో దాదాపు 8.0 కోట్ల డయాబెటిస్ రుగ్మత కలిగి అభాగ్యులు ఉన్నారు. డయాబెటిస్ రేటులో అగ్రభాగాన 31 శాతంతో పాకిస్థాన్ ముందు వరసలో ఉన్నది. మధుమేహం ఉన్నట్లు తెలియక కోట్ల మంది ప్రమాదకర జీవనం గడుపుతున్నారని గమనించాలి. మధుమేహం రాకుండా ఉండడానికి లేదా మధుమేహం పెరగకుండా అదుపులో ఉండడానికి శారీరక శ్రమ లేదా వ్యాయామం చేయడం, కార్బోహైడ్రేట్ ఆహారాన్ని తగ్గించడం, నీటిని అధికంగా తాగడం, బరువును నియంత్రించు కోవడం, పొగకు దూరంగా ఉండడం, ఆహారాన్ని తక్కువ పరిమాణంలో ఎక్కువ సార్లు తీసుకోవడం, చురుకుగా పని చేయడం, పీచు కలిగిన ఆహార పదార్థాలను వాడడం, విటమిన్ డి లోపం లేకుండా జాగ్రత్త పడడం, జంక్ లేదా ప్రాసెస్డ్ ప్యాకెట్ ఆహార పదార్థాలు వాడకపోవడం లాంటి పలు జీవనశైలి మార్గాలను అలవర్చుకోవాలి.

అంధత్వం (విజన్):

ప్రపంచవ్యాప్తంగా 2.2 బిలియన్ ప్రజలు పలు రకాల దృష్టి దోషంతో జీవితాలను గడుపుతున్నారు. వీరిలో 25.3 కోట్ల అభాగ్యులు దూర దృష్టి దోషంతో, 3.6 కోట్ల ప్రజలు అంధత్వ సమస్యలతో తమ జీవితాలను చిమ్మ చీకట్లలో గడుతున్నారు. దృష్టి లోపం కలిగిన వారిలో సగానికి పైగా దాదాపు 1.1 బిలియన్ల ప్రజలు నయం కాగలిగిన (ప్రీవెమటబుల్ బ్లైండ్‌నెస్) దృష్ఠిదోషాలతో బతుకులు ఈడుస్తున్నట్లు గుర్తించబడింది. దృష్టి దోషాలకు కారణాలుగా రిఫ్రాక్టివ్ ఎర్రర్స్, కాటరాక్ట్, వయో-ఆధార కండరాల క్షీణత, గ్లాకోమా, డయాబెటిక్ రెటినోపతి, కార్నియల్ ఒపాసిటీ, ట్రాకోమాలు పేర్కొనబడినవి. ప్రపంచ దృష్టి దోషం కలిగిన వారిలో 89 శాతం ప్రజలు అభివృద్ధి చెందుతున్న దేశాల వారే అని తేలింది. అన్ని వర్గాల ప్రజలు అంధత్వ సమస్యలతో బాధ పడుతున్నప్పటికీ అధిక సంఖ్యలో వృద్ధులు కంటి చూపు సమస్యలతో సతమతం అవుతున్నారు. స్వల్ప, మధ్యస్థ, తీవ్ర దృష్టి దోషాలు కలిగిన ప్రజలతో పాటు అంధత్వంతో బాధపడే వారు కూడా ఉన్నారు. దూరదృష్టి లోపం కలిగిన 1.1 బిలియన్లలో 8.84 కోట్లు రిఫ్రాక్టివ్ ఎర్రర్స్, 9.4 కోట్లు కాటరాక్ట్, 7.7 మిలియన్ల గ్లకోమా, 4.2 మిలియన్ల కర్నియల్ ఒపాసిటీస్, 3.9 మిలియన్ల డయాబెటిక్ రెటినోపతీ, 2 మిలియన్ల ట్రాకోమా సమస్యలతో బాధ పడుతున్నట్లు తేలింది. దృష్టిదోషాలతో వ్యక్తిగతంగా జీవితం చీకట్లపాలు కావడమే కాకుండా ఆయా దేశాలకు భారీ ఆర్థిక భారంగా మారుతున్నది. ప్రఖ్యాత అంధత్వ మహిళ హెలెన్ కెల్లర్ చొరవతో అంతర్జాతీయ లయన్స్ సంస్థ దృష్టి దోష సమస్యలను దూరం చేస్తూ పలు నేత్ర ఆసుపత్రులను నెలకొల్పి పేద వర్గాలకు ఉచితంగా దృష్టిని కల్పించే ప్రయత్నాలను చేస్తూనే ఆసుపత్రులను నెలకొల్పి దృష్టి దాతలుగా మంచి పేరును తెచ్చుకోవడం ముదావహం.

ఆకలి (హంగర్):

ప్రపంచవ్యాప్తంగా మానవాళి తీవ్రమైన పేదరికంతో ఆకలి చావులకు అంచున నిలబడి జీవచ్ఛవాల్లా బతుకుతున్నారు. పట్టెడన్నం కోసం పరితపిస్తూ ఆకలిచావులతో సంసారాలను ఈడుస్తున్నారు. 2020 వివరాల ప్రకారం 81.5 కోట్ల ప్రజలు కడు పేదరికంలో ఆకలితో బతుకుతుండగా, 15.5 కోట్ల పిల్లలు పోషకాహారలోపంతో పొట్టిగా (స్టంటెడ్ గ్రోత్), 33 శాతం మహిళలు రక్తహీనతతో బాధ పడుతున్నారు. పేదలు ఆహారం దొరక్క అలమటిస్తుంటే, 33 శాతం సరఫరా శృంఖలంలో ఆహార పదార్థాలు వ్యర్థం కావడం సోచనీయంగా ఉన్నది. ప్రపంచ ఆరోగ్య సంక్షోభానికి కారణాలుగా వాతావరణ ప్రతికూల మార్పులు, విపత్తులు, కరువులు, యుద్ధాలు, ధరల పెరుగుదల, పని కల్పన లేకపోవడం లాంటివి పేర్కొనబడినవి. ప్రపంచ మానవాళికి ఆహార అభద్రత, పోషకాహార లోపాలు ఓ పెద్ద సమస్యగా మారుతున్నాయి. ఒక వ్యక్తి రోజుకు 1,800 కాలరీల కన్న తక్కువ ఆహారం తీసుకున్నపుడు ఆకలిచావులకు దగ్గరవుతారు. సమతుల ఆహారం లభించినపుడు మాత్రమే మానవాళి ఆరోగ్యంగా మనగలుగుతుంది. ఆహార ధాన్యాల ఉత్పత్తి, సరఫరా శృంఖలం, వినియోగం సక్రమంగా జరిగితేనే ఆరోగ్యం సిద్ధిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా నేడు 82.1 కోట్ల ప్రజల ఆకలి సమస్యలో 24 శాతం భారతంలోనే ఉన్నట్లు, 19 కోట్ల మంది పోషకాహారలోపంతో ఉన్నారని తేలడం విచారకరం. పోషకాహారలోపంతో ఇండియాలో రోజుకు 3,000 మంది బాలలు మరణిస్తున్నట్లు తేలింది. ఆకలి సమస్య తీవ్రంగా ఉన్న 119 దేశాల జాబితాలో ఇండియా 100వ స్థానంలో ఉన్నట్లు కఠిన వాస్తవాలు వివరిస్తున్నాయి. ఇదే క్రమంలో ఆకలి భారతంలో 40 శాతం ఆహారం వృధా అవుతుండడం మహా దారుణమని, నేరసమానమని తెలుసుకోవాలి.

పర్యావరణం (ఎన్విరాన్‌మెంట్):

సౌరమండలంలోని గ్రహాలు, ఉపగ్రహాల్లో భూమిపై మాత్రమే జీవకోటి మనుగడ సాధ్యమవుతున్నది. ఆరోగ్యకర పర్యావరణానికి ప్రధానంగా హరిత క్షేత్రాలు(అడవులు, హరిత వనాలు), నీటి నిల్వ వనరులు (సముద్రాలు, సరస్సులు, చెరువులు, నదులు, కుంటలు) కనీస అవసరాలు అవుతున్నాయి. పర్యావరణంలో హరిత భాగాలు తరగడం, నీటి నిల్వల వనరులు కుచించుకుపోవడం, జీవ వైవిధ్యం కొరవడడం, కాలుష్యాలు పెరగడం, భూతాపం, శిలాజ ఇంధన వినియోగం, నీటి కొరత, ఓజోన్ పొర తరుగుదల, సముద్ర ఆహార అతి వినియోగం, పాలనలో అలసత్వం ఆహార వ్యార్థాలు, ప్లాస్టిక్ కాలుష్యం, అడవుల నరికివేత, గాలి కాలుష్యం, మంచు కొండలు కరగడం, సముద్రాలు ఆమ్లీకరణం కావడం, అసంబద్ధ సాగు విధానాలు, కార్చిచ్చులు, పారిశ్రామిక వ్యర్థాలు మె?దలగు ప్రభావాలతో ప్రాణికోటి మనుగడ ప్రశ్నార్థకం అవుతున్నది. భూమిపై 30 శాతం అడవులు,3 ట్రిలియన్ల వృక్షాలు ఉండగా ప్రతి ఏట 15 బిలియన్ల చెట్లు నరికి వేయడమే కాకుండా నాటి నుంచి నేటి వరకు 46 శాతం వృక్ష సంపద మానవ అనాలోచిత, స్వార్థ కారణంగా తరిగి పోయింది. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులు కావాలసిందే అని ప్రచారం చేయాలని లయన్స్ లాంటి పలు సంస్థలు వెల్లడిస్తున్నాయి.

బాలల కాన్సర్ (చైల్డ్‌వుడ్ కాన్సర్):

ప్రపంచవ్యాప్తంగా ప్రతి 2 నిమిషాలకు ఒక చైల్డ్‌కు కాన్సర్ నిర్ధారించబడుతున్నది. పిల్లలు, కౌమార దశ యువత మరణాలకు ప్రధాన కారణంగా కాన్సర్ నిలుస్తున్నది. అధిక ఆదాయ దేశాల్లో 80 శాతం వరకు పిల్లల కాన్సర్ నయం అవుతున్నదని, అల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లో మాత్రం 30 శాతం వరకు మాత్రమే నయం అవుతున్నట్లు గణాంకాలు వివరిస్తున్నాయి. ప్రతి ఏట 4 లక్షల మంది 0-19 ఏండ్ల పిల్లలు/యువతకు కాన్సర్ సోకుతున్నది. అధిక కేసుల్లో రక్తం (లుకామియా), మెదడు, నాడీ మండల, లింఫోమా, ట్యూమర్స్ రకాలైనా క్యాన్సర్లు నిర్ధారణ అవుతున్నాయి. కాన్సర్ రోగ నిర్ధారణ సౌకర్యాల లేమి, నిర్ధారణలో లోపాలు, ఆలస్యంగా నిర్ధారణ కావడంతో పేద దేశాల్లోని పిల్లలు కాన్సర్‌తో ప్రాణాలు అర్పిస్తున్నాయి. కాన్సర్ వ్యాధి సోకడానికి ఏ ప్రత్యేక కారణాలు ఉండవు. అన్ని వర్గాలు, వయస్సులు ఉన్న ప్రజలకు కాన్సర్ రావచ్చు. అతి తక్కువ సందర్భాల్లో పర్యావరణ, జీవనశైలి కారణంగా పిల్లల్లో కాన్సర్ రావచ్చని తేలింది. పిల్లల్ని కాన్సర్ బారిన పడకుండా కుటుంబ పెద్దలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. కాన్సర్ వ్యాధి లక్షణాలను తొలి దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని పెద్దలు తెలుసుకోవాలి. కాన్సర్ చికిత్స సాధారణంగా అతి ఖరీదైనదే కాకుండా తీవ్ర బాధతో కూడుకునేదిగా ఉంటుందని గమనించాలి. ప్రపంచవ్యాప్త కాన్సర్ కేసుల్లో సగానికి పైగా కేసులు గుర్తించకుండానే ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని గమనించాలి.



– డా।। బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# తక్కువ ఖర్చుతో, అందరికీ ఆరోగ్య సంరక్షణ అనేది ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని 'ఆరోగ్యకరమైన భారతదేశం' కోసం రోడ్ మ్యాప్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:కథువా ప్రభుత్వ వైద్య కళాశాల కొత్త బ్లాక్ లో జమ్మూ కాశ్మీర్ మొట్టమొదటి అత్యాధునిక టాటా మెమోరియల్ సెంటర్ (టిఎంసి) ముంబైని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) , పి ఎం ఒ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ, స్పేస్ శాఖల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు ప్రారంభించారు. జమ్ముకశ్మీర్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ ప్రాంతాలకు ఈ సదుపాయం ఉపయోగపడుతుందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

క్యాన్సర్ రోగిని ముంబైలోని టాటా ఆసుపత్రిలో చేర్పించాలని లేదా సహాయకులకు వసతి ఏర్పాటు చేయాలని కోరుతూ నిరాశ చెందిన కుటుంబ సభ్యుల నుండి ప్రతిరోజూ ఉదయం ఈ ప్రాంతంలోని వివిధ ప్రదేశాల నుండి కాల్స్ రావడం తనకు బాధ కలిగించిందని మంత్రి అన్నారు. అందుకే కథువాలో టాటా అనుబంధ విభాగాన్ని ప్రారంభించాలని నిర్ణయించామని, తద్వారా టాటా మెమోరియల్ సెంటర్ ముంబై నియంత్రణ అథారిటీ అయిన డిపార్ట్మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీలో పత్రాలను తరలించినట్టు తెలిపారు.

పెరుగుతున్న ఆయుర్దాయం, మారుతున్న జీవనశైలి, పర్యావరణ కారకాలు మొదలైన వాటితో క్యాన్సర్ వ్యాప్తి అంటువ్యాధి నిష్పత్తిలో ఉందని, అన్ని రకాల , అన్ని అవయవాల క్యాన్సర్లు ప్రతిచోటా సంభవిస్తున్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. కథువాలో టాటా శాటిలైట్ క్యాన్సర్ కేర్ ఫెసిలిటీ ఈ ప్రాంతానికి గొప్ప వరం అని ఆయన అన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో శాటిలైట్ ఆస్పత్రులు, టాటా మెమోరియల్ సెంటర్ సదుపాయం ప్రారంభించామని, గౌహతిలో కూడా ఆన్కో డీఎం, ఎంసీహెచ్ సూపర్ స్పెషాలిటీ కోర్సులు ప్రారంభమయ్యాయని, ఆ తర్వాత కథువాకు కూడా అవకాశం కల్పించవచ్చని తెలిపారు.

ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో శాటిలైట్ ఆస్పత్రులు, టాటా మెమోరియల్ సెంటర్ సదుపాయం ప్రారంభించామని, గౌహతిలో కూడా ఆన్కో డీఎం, ఎంసీహెచ్ సూపర్ స్పెషాలిటీ కోర్సులు ప్రారంభమయ్యాయని, ఆ తర్వాత కథువాకు కూడా అవకాశం కల్పించవచ్చని తెలిపారు.

కథువా-ఉధంపూర్-దోడా పార్లమెంటరీ నియోజకవర్గం 3 మెడికల్ కాలేజీలు, నార్త్ ఇండియాలో మొదటి బయోటెక్ పార్క్ వంటి అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలతో భారతదేశ భవిష్యత్తు 'హెల్త్ సర్క్యూట్'గా మారనుందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

ఈ రోజు జిఎంసి కథువాలో డే-కేర్ కెమోథెరపీ (ఆన్కో-కేర్) యూనిట్ ను ప్రారంభించడంతో ఈ ప్రాంతంలో ఇంతవరకు లోటు గా ఉన్న తక్కువ ఖర్చు క్యాన్సర్ చికిత్స ఇక అందుబా టులోకి వచ్చిందని పేర్కొన్నారు.

జీఎంసీ కథువాలో డే కేర్ కీమోథెరపీ యూనిట్, 300 ఎల్ పి ఎం ఆక్సిజన్ ప్లాంట్, మెటర్నల్ ఐసీయూ ప్రారంభోత్సవం సందర్భంగా డాక్టర్ జితేంద్ర సింగ్ భారీ సమూహాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

రాబోయే సంవత్సరాల్లో జిఎంసి కథువాలో ఆంకో-కేర్ ను అప్ గ్రేడ్ చేస్తామని, ఆంకో డిఎం, ఎంసిహెచ్ సీట్లు ఇస్తామని, చికిత్స, ఉపన్యాసాలు సెమినార్ల కోసం ప్రపంచ స్థాయి క్యాన్సర్ నిపుణులను ఇక్కడకు ఆహ్వానిస్తామని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

వివిధ రకాల క్యాన్సర్ల చికిత్స గురించి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, భారతదేశంలో బయోటెక్నాలజీ రంగం 2025 నాటికి 150 బిలియన్ డాలర్ల బయో ఎకానమిని సాధించనుందని, ఇది 2022 లో 100 బిలియన్ డాలర్లకు పైగా ఉందని, 'సెర్వావాక్' వంటి ప్రాణాంతక వ్యాధుల నివారణకు వ్యాక్సిన్ల ఉత్పత్తిలో భారతదేశం ముందంజలో ఉందని అన్నారు.

ప్రారంభోత్సవం సందర్భంగా డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో చౌకైన, అందుబాటులో ఉన్న ఆరోగ్య సంరక్షణ 'ఆరోగ్యకరమైన భారతదేశం' కోసం రోడ్ మ్యాప్ అని, దేశంలో 260 కి పైగా కొత్త వైద్య కళాశాలలు ఏర్పాటు అయ్యాయని, ఎంబిబిఎస్ సీట్లు 79% పెరిగాయని, 9 సంవత్సరాలలో 93% పిజి సీట్లుపెరిగాయని, , 22 ఎయిమ్స్ ఆమోదం పొందాయని వివరించారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, భారతదేశం డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, భారతదేశం సెక్టోరల్ , సెగ్మెంటెడ్ ఆరోగ్య సేవల పంపిణీ విధానం నుండి సమగ్ర అవసరాల ఆధారిత ఆరోగ్య సంరక్షణ సేవకు మారిందని, సంక్షోభ నిర్వహణ, ముందస్తు ఆరోగ్య సంరక్షణలో ఇప్పుడు రోల్ మోడల్ గా కనిపిస్తోందని అన్నారు.

దేశంలో తొలిసారిగా 'ప్రివెంటివ్ హెల్త్ కేర్'ను వెలుగులోకి తెచ్చినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి డాక్టర్ జితేంద్ర సింగ్ కృతజ్ఞతలు తెలిపారు, అందువల్లే కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలో, భారతదేశం రెండు డిఎన్ఎ వ్యాక్సిన్లు , ఒక నాసికా వ్యాక్సిన్ ను ఉత్పత్తి చేయగలిగిందని అన్నారు.

జిఎంసి కథువాలో డే-కేర్ కెమోథెరపీ ఆన్కో-కేర్ యూనిట్ ఏర్పాటు ఈ ప్రాంతంలో క్యాన్సర్ చికిత్సను తక్కువ ఖర్చు లో అందుబాటులో ఉంచుతుందని జమ్మూ కాశ్మీర్ ఆరోగ్య ,వైద్య విద్య కార్యదర్శి శ్రీ భూపిందర్ కుమార్ తన ప్రసంగంలో తెలిపారు.

ఈ కార్యక్రమంలో కథువా డీడీసీ వైస్ చైర్మన్ రఘునందన్ సింగ్ బబ్లూ, కథువా డీసీ రాకేశ్ మిన్హాస్, పె టి ఎం ఫౌండేషన్ కు చెందిన కె కె పరాశర్, మహా మానవ్ మాలవీయ మిషన్ కు చెందిన నీరజ్ గౌడ్, జె అండ్ కె బ్యాంక్ జి ఎం సునీల్ కుమార్ గుప్తా, నాబార్డ్ సి జి ఎం బాల మోదీ శ్రీధర్, ప్రిన్సిపల్ జీఎంసీ కథువా, మెడికల్ సూపరింటెండెంట్ జీఎంసీ కథువా పాల్గొన్నారు.

# అమెరికాలో పర్యటించిన నావల్ స్టాఫ్ చీఫ్ అడ్మిరల్ ఆర్ హరి కుమార్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:నావల్ స్టాఫ్ అధినేత అడ్మిరల్ ఆర్ హరి కుమార్ (సీఎన్ఎస్) 19 - 22 సెప్టెంబర్ 2023 వరకు అమెరికాలో జరిగిన 25వ అంతర్జాతీయ సీపవర్ సింపోజియంకు (ఐఎస్ఎస్) హాజరయ్యారు. ఐఎస్ఎస్ కార్యక్రమాన్ని అమెరికా నావికాదళం అమెరికా నావల్ వార్ కాలేజీ, న్యూపోర్ట్, రోడ్ ఐలాండలో నిర్వహించింది. ఇండో-పసిఫిక్‌లో సముద్ర సహకారాన్ని పెంపొందించడం భాగస్వామ్య దృక్పథం కోసం ఎఫ్ఎఫ్ఐతో నిమగ్నమయ్యే అవకాశాన్ని అందిస్తుంది. సీఎన్ఎస్ కూడా అమెరికా, ఆస్ట్రేలియా, ఈజిప్ట్, ఫిజి, ఇజ్రాయెల్, ఇటలీ జపాన్, కెన్యా, పెరూ, సౌదీ అరేబియా, సింగపూర్ ఉ బ్రిటన్ వంటి వివిధ దేశాల నుండి తన సహచరులతో ఐఎస్ఎస్ పక్కన ద్వైపాక్షిక నిశ్చితార్థాలను నిర్వహించింది. ఈ పర్యటనలో జరిగిన విస్తృతమైన నిశ్చితార్థాలు ఉచిత ఓపెన్ మరియు ఇండో-పసిఫిక్, ఇంటర్నేషనల్ రూల్స్-బేస్డ్ ఆర్డర్ కోసం దార్శనికతను సాకారం చేయడంలో భారత నౌకాదళం యొక్క దృఢత్వానికి నిదర్శనం. సందర్శన సమయంలో మలబార్, ఆర్ఐఎంపీఏసీ, సీ డ్రాగన్ మరియు టైగర్ ట్రయంఫ్ వంటి ద్వైపాక్షిక మరియు బహుపాక్షిక విన్యాసాలలో ఎక్కువ ఐఎన్-యుఎస్ఎన్ కార్యాచరణ నిశ్చితార్థాలను అన్వేషించడానికి కూడా విస్తృతమైన చర్చలు జరిగాయి. వివిధ రంగాలలో పరస్పర చర్యను సంస్థాగతీకరించడానికి రెండు నౌకాదళాల మధ్య రెగ్యులర్ సబ్జెక్ట్ మేటర్ ఎక్స్‌పర్ట్ మార్పిడి కూడా జరుగుతుంది. ఐఎస్ఎస్ వద్ద సీఎన్ఎస్ మానవ వనరుల నిర్వహణ యొక్క సవాళ్ల గురించి విస్తృతంగా విశిధీకరించింది. శిక్షణ పొందిన సిబ్బంది నియామకం మరియు నిలుపుదల గురించి మరియు అగ్నిపథ్ పథకం ద్వారా వీటిని పరిష్కరించడానికి భారతదేశం యొక్క చొరవ, మహిళలకు సాధికారత మరియు భారత నావికాదళాన్ని లింగ-తటస్థ శక్తిగా నడిపించడం గురించి ఇందులో నిర్దిష్టంగా ప్రస్తావించింది. అమెరికాలోని సీఎన్ఎస్ సందర్శన అపెక్స్ లెవల్ నేవీ టు నేవీ ఎంగేజ్‌మెంట్‌లకు ద్వైపాక్షిక సహకారాన్ని మరింతగా పెంపొందించడానికి అలాగే ఇండో-పసిఫిక్ అంతటా విభిన్న భాగస్వాములతో పరస్పర చర్చకు ఒక ముఖ్యమైన అవకాశాన్ని అందించింది.

# అవకాశం దొరికిన ప్రతిసారీ మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించాడు

**-భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ సింగ్ ఆరోపించిన ఢిల్లీ పోలీసులు**

న్యూఢిల్లీ సెప్టెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : బీజేపీ ఎంపీ, భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ అవకాశం దొరికిన ప్రతిసారీ మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించాడని ఢిల్లీ పోలీసులు ఆరోపించారు. అందుకు సంబంధించిన అన్ని ఆధారాలను సేకరించినట్లు ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టుకు పోలీసులు తెలిపారు. అదేవిధంగా మహిళా రెజ్లర్ల ఆరోపణలపై విచారణ కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ బ్రిజ్ భూషణ్‌కు క్లీన్ చిట్ ఇవ్వలేదనే విషయాన్ని పోలీసులు కోర్టులో ప్రస్తావించారు.

ఈ మేరకు పోలీసులు ఢిల్లీ కోర్టుకు నివేదిక సమర్పిం చారు. ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు తజకిస్థాన్ వెళ్లిన మహిళా రెజ్లర్లలో ఒకరిని బ్రిజ్ భూషణ్ తన గదికి పిలిచి గట్టిగా కౌగిలించుకున్నాడని, ఆమె ప్రతిఘటించడంతో ఓ తండ్రిలా తాను ఈ ఇలా చేశానని చెప్పాడని పోలీసులు తమ నివేదికలో పేర్కొన్నారు. అంతేగాక అనుమతి లేకుండా తన చొక్కాను బ్రిజ్ భూషణ్ పైకి ఎత్తాడని మరో మహిళా రెజ్లర్ ఫిర్యాదు చేసిందని,

ఈ రెండు ఘటనలు బ్రిజ్‌భూషణ్ ఉద్దేశపూర్వకంగానే ఆ పనులు చేశాడనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని పోలీసులు కోర్టుకు తెలిపారు. కాగా, కొన్ని నెలల క్రితం బ్రిజ్ భూషణ్ తమను లైంగికంగా వేధిస్తున్నాడని ఓ మైనర్‌తో పాటు ఏడుగురు మహిళా రెజ్లర్లు ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తర్వాత చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో మైనర్ రెజ్లర్ తన ఫిర్యాదును వెనక్కి తీసుకున్నది.

# ఆసియా గేమ్స్‌లో భారత్‌కు పతకాల పంట

**-షూటింగ్‌లో భారత్‌కు రెండో పతకం..**

**-మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో రమితకు కాంస్యం**



హాంగ్జౌ సెప్టెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఆసియా గేమ్స్‌లో భారత్‌కు పతకాల పంట పండుతోంది. చైనాలోని హాంగ్జౌ వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల షూటింగ్ విభాగంలో రెండో పతకం దక్కింది. ఇప్పటికే మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ ఈవెంట్‌లో రమిత, మొహులీ ఘోష్, ఆషి చౌక్సీతో కూడిన జట్టు రజత పతకం నెగ్గింది. చైనా 1896.6 పాయింట్లతో గోల్డ్ మెడల్ సాధించగా, 1886 పాయింట్లతో భారత్ రెండో స్థానంలో నిలిచింది. ఇక 1880 పాయింట్లతో మంగోలియా జట్టు కాంస్య పతకం దక్కించుకుంది. ఇప్పుడు షూటర్ రమితా జిందాల్ (19) మరో పతకాన్ని భారత్ ఖాతాలో వేసింది. మహిళ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఈ విభాగంలో 252.7 స్కోర్‌తో చైనాకు చెందిన హువాంగ్ యూటింగ్ బంగారు పతకం దక్కించుకోగా, చైనాకే చెందిన హాన్ జియాయు 251.3 స్కోర్‌తో సిల్వర్ నెగ్గింది. భారత్ షూటర్ రమిత జిందాల్ 230.1 స్కోర్‌తో కాంస్యం గెలుచుకుంది. కాగా, ఆసియా గేమ్స్ మహిళల షూటింగ్ వ్యక్తిగత విభాగంలో చైనా షూటర్ హు వాంగ్ యూటింగ్ 252.7 స్కోర్ నమోదు చేసి సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఈ విభాగంలో ఇంత స్కోర్ నమోదు కావడం ఇదే తొలిసారని నిర్వాహకులు తెలిపారు. కాగా, రమిత జిందాల్ నెగ్గిన కాంస్యంతో కలిపి భారత్ పతకాల సంఖ్య నాలుగుకు చేరింది. రోయింగ్‌లో రెండు పతకాలు వచ్చాయి.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గ్రూప్ 1 పరీక్ష రద్దు

**-కేసీఆర్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం**

**-జోగులంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్**

గద్వాల సెప్టెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );నిరుద్యోగుల ఎడల కేసీఆర్ ప్రభుత్వం వ్యవహరించిన దుర్మార్గపు ధోరణి మూలంగానే హైకోర్టు గ్రూపు 1 పరీక్షను రద్దు చేసిందని జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహేష్ ఒక ప్రకటనలో విమర్శించారు. కేసీఆర్ పాలనకు పరాకాష్టనే బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి నుండి ఉద్యోగాల భర్తీ విషయంలో మోసపూరితమైన వైఖరి, నిరుద్యోగుల పట్ల కపట ప్రేమ తేటతెల్లం మైనదని పేర్కొన్నారు. గతంలో టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఉద్యమిస్తే రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదు. కెసిఆర్ ప్రభుత్వానికి నిజాయితీగా, చిత్తశుద్ధితో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం కూడా చేతకానీ ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది బి. అర్ ఎస్ ప్రభుత్వం అని దుయ్యబట్టారు. తెలంగాణా ప్రభుత్వం ఒక పక్క అడ్డదిడ్డంగా, ఇష్టానుసారంగా నోటిఫికేషన్లు ఇవ్వడం, మరో పక్క ఎవరో ఒకరు కోర్టుకెళ్లడం నోటిఫికేషన్పై కోర్టులు స్టే ఇవ్వడం వలన నిరుద్యోగులు అన్యాయం అవుతున్నారు. నేడు రాష్టంలో నిరుద్యోగులు అనేక అవాంతరాలు, అడ్డంకులు, కష్టాలు ఓర్చుకుని గ్రూప్ 1 పరీక్షను రాసిన అభ్యర్థుల ఆవేదన, ఆక్రందన ప్రభుత్వం తప్పుకుండా తగులుతుంది. ప్రభుత్వం అర్ధవంతంగా నిర్వహించని బయోమెట్రిక్ అభ్యర్థులది తీసుకోలేదనే కారణంగా హైకోర్టు ఈ రోజు గ్రూప్ 1 పరీక్షా రద్దు చేయడం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, టీఎస్పీఎస్సీ అసమర్థతే, పేపర్ లీకేజీతో ఇటీవలే రద్దయిన పరీక్షను పూర్తి స్థాయిలో నిర్వహించకపోవడం వల్ల, ఇప్పుడు మళ్లీ కోర్టు రద్దు చేయడం మూలాన నిరుద్యోగులు తీవ్రమైన మానసికమైన మనోవేదనకు గురి అవుతున్నారు. పేపర్ లీకేజీ పై కనీస బాధ్యత లేకుండా, రివ్యూ కూడా చేయటం చేతకాని దుస్థితి నెలకొంది. కేసీఆర్ పాలనలో నిరుద్యోగులు అడుగడుగునా దగా, మోసం, నిర్లక్ష్యానికి గురయ్యారు. దీనికి పూర్తి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి. తక్షణమే టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డిను తొలగించి బోర్డును ప్రక్షాళన చేయాలి. కెసిఆర్ ప్రభుత్వ నిర్లక్ష్య, మోసపూరిత వైఖరికి నిరసనగా ప్రభుత్వ డొల్లతనం బట్టబయలు చేస్తు నిరుద్యోగుల గోడు అవేశ ఆక్రందనలు వినిపించేలా పెద్ద ఎత్తున విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యమించాలని తట్టే మహేష్ పిలుపునిచారు.

# వివిధ రాష్ట్రాల్లో మరో 9 వందే భారత్ రైళ్లు ప్రారంభం

**-వీటిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ**

**- కాచిగూడలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభం**

న్యూఢిల్లీ సెప్టెంబర్ 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఇండియన్ రైల్వేస్‌లో అధునాతన సదుపాయాలతో అందుబాటులోకి తీసుకొచ్చిన వందే భారత్ రైళ్ల సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. ఇప్పటికే 25 వందే భారత్ రైళ్లు వివిధ రాష్ట్రాల్లో సేవలందిస్తుండగా తాజాగా మరో 9 రైళ్లు ప్రారంభమయ్యాయి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వీటిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ కొత్త రైళ్లలో కాచిగూడ-యశ్వంత్‌పూర్, విజయవాడ-చెన్నై రైళ్లు కూడా ఉన్నాయి. కాచిగూడలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి జెండా ఊపి వందే భారత్ రైలును ప్రారంభించారు. విజయవాడలో జరిగిన వందే భారత్ రైలు ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర మంత్రి భారతి ప్రవీణ్ పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల్లోని పలు నగరాల మధ్య ఈ రైళ్లు సేవలందిస్తున్నాయి.

# ప్రజాసమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్



ఖమ్మం, సెప్టెంబర్ 25: (నేటినిజం ప్రతినిధి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమం పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ ఆద్వర్యంలో సోమవారం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఫిర్యాదులో వృద్ధాప్యంలో వారసులు పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలు ఫిర్యాదు వచ్చాయి. అదేవిధంగా భూవివాదాలు, కుటుంబ, వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు, భార్యభర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్ హెచ్ వో అధికారులకు ఆదేశించారు.

# బీసీ బిల్లుకై 'మరో మరో స్వాతంత్ర్య సమరం' నిర్మిస్తాం

### -డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు
### -నెల 26న తలపెట్టిన సదస్సు అక్టోబర్ మొదటి వారంకు వాయిదా

హైదరాబాద్ సెప్టెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );"చట్టసభలలో" బీసీ బిల్లు సాధనకై మరో స్వతంత్ర సమరంలా జాతీయ ఉద్యమాన్ని నిర్మిస్తామని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు తెలిపారు. ఈనెల 26న తలపెట్టిన సదస్సును భారీ స్థాయిలో నిర్వహింప తలపెట్టడానికి అక్టోబర్ మొదటివారం కు వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. సోమవారం ఆయన బిసి సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య తో కలిసి మీడియా సమావేశం లో మాట్లాడుతూ ' 'మహిళా బిల్లుల్లో 'ఓబీసీ సబ్ కోటాను' చేర్చి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. 75 కోట్ల ఓబిసి డిమాండ్ను తప్పక నెరవేర్చినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తి అన్నారు బీసీల డిమాండ్లను కేంద్రం సానుకూలంగా పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. తక్కువ సమయంలో తేదీని నిర్ణయించడం, గణేష్ నవరాత్రుల కారణంగా అనేకమంది ప్రముఖుల సూచనల మేరకు ఈ నెల '26'న నిర్వహించాల్సిన "బీసీ బిల్లు" సాధన సదస్సును వాయిదా వేస్తున్నట్టు తెలిపారు. అక్టోబర్ మొదటి వారంలోగా నిర్ణయించి ,భారీ స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. బీసీ సంఘాలు, సామాజిక వేత్తలు, వివిధ ప్రభుత్వ బాధ్యతల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, ఈ అంశంపై పూర్తిస్థాయిలో పనిచేసే నిపుణులను కూడా 'బీసీ సదస్సు'కు ఆహ్వానించనున్నట్లు తెలిపారు.

# రేషన్ కార్డుల కేవైసీ ప్రక్రియ..పునఃసమీక్షించాలి

### - కేంద్రాన్ని కోరిన మంత్రి గంగుల కమలాకర్

హైదరాబాద్ సెప్టెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రేషన్ కార్డుల కేవైసీ ప్రక్రియపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ లేఖ రాశారు. ప్రవాస తెలంగాణీయుల ప్రయోజనాలు కాపాడడానికి నిబంధనలు పున:సమీక్షించాలని కేంద్రాన్ని కోరారు. తెలంగాణ రేషన్ కార్డుదారుల ప్రయోజనాలు ముఖ్యమంత్రి కేసీఆర్ కాపాడతారు. తెలంగాణ పౌరులెవరూ ఆందోళనలకు గురికావద్దు అని మంత్రి గంగుల కమలాకర్ సూచించారు. ఈ మేరకు కేంద్ర మంత్రికి మంత్రి గంగుల కమలాకర్ లేఖ రాశారు. ఆహారభద్రతా కార్డుల్లో నూతనంగా కేవైసీ నిబంధనలు అమలు చేయాలనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో తెలంగాణ ప్రజల్లో నెలకొన్న తీవ్ర ఆందోళనకర పరిస్థితులను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దేశం మొత్తం పరిస్థితులకు తెలంగాణ పరిస్థితులకు గల వైవిధ్యం విభిన్నమైనది. దశాబ్దాల కాంగ్రెస్ పాలనా వైఫల్యాల వల్ల సరైన ఉపాధి లేక ఇక్కడి ప్రజలు పెద్ద సంఖ్యలో గల్ఫ్, ఇతర దేశాలతో పాటు దేశంలోని ముంబై, భీవండి తదితర ప్రాంతాలకు పెద్ద ఎత్తున వేలాది మంది వలసలు పోయి బతికే దౌర్భాగ్య పరిస్థితులు తలెత్తాయి. ఈ దుస్థితిని రూపుమాపడానికే తమ సీఎం కేసీఆర్ సారథ్యంలో సుధీర్ఘ పోరాటం చేసి తెలంగాణను సాధించుకున్నాము. సాధించిన తెలంగాణను దేశంలోనే అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుకుంటున్నాము. ఇప్పటికే సాగునీరు, తాగునీరు, పరిశ్రమల ఏర్పాటు తదితర కీలక రంగాల్లో గణనీయమైన వృద్ధిని సాధించి మౌళిక వసతులు సహా అన్ని రంగాల్లో దేశానికి మార్గనిర్దేశకత్వం వహిస్తున్నాము. ఈ కృషితో ప్రస్తుతం వలసలను అరికట్టడంతో పాటు గతంలో వలసపోయిన తెలంగాణ ప్రజలు పెద్ద ఎత్తున తిరిగి స్వరాష్ట్రం రావడానికి ప్రోత్సాహిస్తున్నామని మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. అయితే దశాబ్దాలుగా అపరిష్కృతం కానీ సమస్యలను కేవలం తొమ్మిదేళ్ల స్వల్ప సమయంలో పూర్తిగా రూపుమాపడం ఎంతటి కష్టసాధ్యమో పాలకులుగా మీకు తెలియనిది కాదు అని మంత్రి తన లేఖలో పేర్కొన్నారు. అందువల్ల తెలంగాణ పౌరులు ఇంకా తెలంగాణ అవల జీవనభృతిని కొనసాగిస్తున్నారు. ప్రస్తుత కేంద్రప్రభుత్వ కేవైసీ నిబంధనల వల్ల ముఖ్యంగా ఉత్తర తెలంగాణ ఉమ్మడి జిల్లాలైన కరీంగనర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ తదితర ప్రాంతాల ప్రజలు గల్ఫ్ దేశాలతో పాటు ఇతర చోట్లా? దక్షిణ తెలంగాణ ఉమ్మడి జిల్లాలైన మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్గొండ తదితర ప్రాంతాల ప్రజలు ముంబై తదితర చోట్ల పెద్ద సంఖ్యలో బతుకును వెల్లదీస్తున్నారు. వీరి ప్రయోజనాలు కాపాడడానికి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తుంది. ప్రజల ప్రయోజనాలు కాపాడడమే ప్రభుత్వాల అంతిమ ప్రయోజనమైనందున ప్రవాస తెలంగాణ ప్రజల ప్రయోజనాలు కాపాడడానికి మానవీయ దృక్పథంతో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఖచ్చితంగా పున:సమీక్షించాల్సిన అవసరముందని తమరికి ఈ లేఖ ద్వారా గుర్తు చేస్తున్నాను అని గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ప్రస్తుత కేవైసీ నిబంధనల వల్ల దూరప్రాంతాల నుండి రాలేక ఇబ్బందులు పడుతున్నతెలంగాణ ప్రజానీకం ప్రయోజనాల్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఖచ్చితంగా కాపాడుతుందని ఈ లేఖ ద్వారా భరోసానిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరూ ఎలాంటి ఆందోళనలకు గురికావద్దని సూచిస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం సైతం అదేరీతిలో ప్రజలకు భరోసా కల్పించాల్సిందిగా కోరుతూ ఆహార భద్రతా కార్డుల కేవైసీ నిబందనలపై పున:సమీక్షించాల్సిందిగా కోరుతున్నామని మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు.

# మహిళా ప్రేక్షకుల అభిమానాలను చూరగొంటున్న బుల్లితెర తారలు

హైదరాబాద్ సెప్టెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );హైదరాబాద్ మహానగరం లో ప్రతియేటా ప్రతిష్టాత్మకంగా జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఈ సారి బుల్లితెర తారలు మహిళా ప్రేక్షకుల అభిమానాలను చూరగొంటున్నారు. తెలుగు ప్రేక్షకుల అభిమాన టివి ఛానల్..జెమిని టివి నుండి,. జెమిని సీరియల్లో నటించే బుల్లితెర తారలు నగరం నలుమూలలా ఉండే గణేష్ మండపాలను స్వయంగా సందర్శించి.. గణేష్ పూజలో పాల్గొని.. అక్కడ నిర్వాహకులను.. భక్తులను స్వయంగా కలిసి వారితో ముచటిస్తున్నారు. ఈ కార్యక్రమం తేదీ 19వ తేది నుండి నిమజ్జనం జరిగే రోజు వరకు తొమ్మిది రోజులు పాటు జరుగుతూ ఉంది. మహిళా ప్రేక్షకుల అభిమాన బుల్లితెర తారలంతా గణేష్ మండపాలకు విచ్చేసి అందరిని ఆనందంలో ముంచెత్తుతున్నారు. ఈ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో గణేష్ మండపాలలో దర్శించడం మాకు ఎంతో సంతోషం కలిగించిందని అని బుల్లితెర తారలు తెలియజేస్తున్నారు. జెమినీ టీవీ గణేష్ ఉత్సవాలలో భాగంగా విద్యానగర్ లో మనోరంజని కళా మందిర్ యూత్ అసోసియేషన్ లో మరియు లో శ్రీ సాయి గణేష్ యూత్ అసోసియేషన్ లో మీ అభిమాన సీరియల్ "సుందరి" ఫ్యామిలీ డ్రామా సీరియల్లో హీరోయిన్గా నటిస్తున్న సుందరి (త్రివేణి) మరియు అను ( త్రివేణి) గణేష్ మండపాలని సాయంత్రం నేరుగా గణేష్ మండపానికి వచ్చారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములై విజయవంతం చేశారు..

# బీసీల మహిళలకు స్థానం లేని మహిళా బిల్లు దొరసానులకోసమే

### -బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఎన్.నిర్మల ముదిరాజ్

హైదరాబాద్ సెప్టెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); దేశ వ్యాప్తంగ బీసీలను రాజకీయంగా అణచివేయాడానికి మోది ప్రభుత్వం కుట్ర చేస్తుందని అందులో బాగాంగానే బీసీలకు ప్రాతినిధ్యం లేని మహిళ బిల్లును బలవంతంగా తీసుకవస్తుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రదాన కార్యదర్శి నందిమల్ల నిర్మల ముదిరాజ్ విమర్శించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ మహిళా బిల్లు పేరుతో ప్రస్తుత నరేంద్ర మోడీ ప్రభుత్వం బీసీలను రాజకీయంగా అణిచివేస్తుందని, గత పది సంవత్సరాలుగా బీసీలకు వ్యతిరేకంగా బిజేపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆమె తీవ్రంగా విమర్శించారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, కులగనణ, పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని దేశమంతా ఉద్యమిస్తుంటే ఇవేమీ పట్టించుకోకుండా ఓటు బ్యాంకు రాజకీయాల కోసం బీసీలను రాజకీయంగా అలగదొక్కడానికి మహిళా బిల్లు పేరుతో అన్ని రాజకీయ పార్టీలు కొత్త డ్రామాలాడుతున్నారని ఆమె ఫైర్ అయ్యారు. పేరుకే మహిళా బిల్లు అని మహిళా బిల్లు చాటున అగ్రవర్ణాల పెత్తనమే మల్లి చట్టసభలలో వస్తుందని ఆయన అన్నారు. నేడు దొరలపాలన సాగుతుందని ,రేపు దొరసానులు వస్తారని అన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన చోట కుటుంబ వారసత్వ రాజకీయాలు, వాళ్ళ భర్తలు, కుటుంబ సభ్యులే రాజకీయంగా అధికారంతో చలామణి అవుతున్నారని ఆయన ఆరోపించారు. గత మూడు దాశాబ్దాలుగా బిసి సంఘం జాతీయ అద్యక్షులు ఆర్.కృష్ణయ్యతో కలిసి బిసి మహిళా సంఘాలు పోరాటం చేస్తే రాని మహిళా బిల్లు బిఆర్ఎస్ నాయకురాలు కవిత ఒక్కరోజు ధర్నా చేస్తే బిల్లు పెట్టారని బిఆర్ఎస్ నేతలు సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. ఆనాడు ఆర్.కృష్ణయ్య, బిసి మహిళలు మహిళా బిల్లుకోసం పోరాటం చేసిననాడు ఈ నాయకురాలు ఎక్కడుందని నిర్మల ప్రశ్నించారు. పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టకుండా బీసీ మహిళలకు సబ్ కోట కల్పించకుండా బీసీలను యావత్ బిసిలు,బిసి మహిళలు వ్యతిరేకించాలని నిర్మల ముదిరాజ్ పిలుపునిచ్చారు.

# పలువురికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖమ్మం, సెప్టెంబర్ 25: (నేటినిజం ప్రతినిధి): వైరా మండలంలోని కొండకోడిమ గ్రామంలో ఇటీవల మరణించిన పగడవరపు వెంకటేశ్వర్లు పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి తదుపరి పాలడుగు గ్రామంలో సోమవారం మృతి చెందిన పల్లపాటి కమలమ్మ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుమ్మా రోశయ్య, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, పెద్ద మునగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్, నాయకులు గడల నరేంద్ర నాయుడు, శీలం చైతన్య రెడ్డి, షేక్ ఖాసిం సాహెబ్, గుమ్మా వెంకన్న, తుళ్లూరి నవీన్, మర్రికంటి ఎల్లయ్య,ఎన్ఎస్యుఐ నియోజక వర్గ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్, బండారు శ్రీను, యూసఫ్ ఖాన్, జుబ్బూరి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఒకే విధంగా గ్రామపంచాయతీ వ్యవస్థ ఉండాలి

### -అఖిల భారత పంచాయతీ పరిషత్ డిమాండ్

బెంగళూరు సెప్టెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );.దేశంలో అన్ని రాష్ట్రాల్లో



ఒకే విధంగా గ్రామపంచాయతీ వ్యవస్థ ఉండాలని అఖిల భారత పంచాయతీ పరిషత్ డిమాండ్ చేసింది. అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) సౌత్ ఇండియా జోనల్ కాన్ఫరెన్స్ బెంగళూరులో శేషాద్రిపురంలో గల గాంధీభవన్ కాన్ఫరెన్స్ హాల్లో ఈరోజు ఘనంగా జరిగినది. తొలుత ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలతోటి నివాళులర్పించినారు. అనంతరం భారత దేశంలో అన్ని రాష్ట్రాల్లో గ్రామపంచాయతీ వ్యవస్థ ఒకే విధంగా ఉండాలని అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) సెక్రెటరీ జనరల్ , కేంద్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మాజీ ఎక్స్పర్ట్ కమిటీ మెంబర్ ఎస్ ఎస్ విజయ్ మిశ్రా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 73వ రాజ్యాంగ సవరణలను ఎన్ని రాష్ట్రాల్లో 29 అంశాలను రాష్ట్ర ప్రభుత్వాలు బదిలీ చేసినవో లేదో సమీక్ష చేసి వాటి మీద చర్యలు కూడా తీసుకోవాలని సంపూర్ణంగా 29 అంశాలను కూడా గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధీనంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల స్థానిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు వారు రాష్ట్రాల్లో జరుగుతున్న పంచాయతీరాజ్ వ్యవస్థ గ్రామపంచాయతీలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గురించి విపులంగా చర్చించారు. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా అఖిల భారత పంచాయతి పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు వ్యవహరించారు. అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుంచి ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి గారు సుదీర్ఘంగా ప్రసంగించినారు. ఆంధ్రప్రదేశ్లో పంచాయతీరాజ్ వ్యవస్థ చాలా అధ్వాన స్థితిలో ఉన్నదని గ్రామ సర్పంచులకు ఏ విధమైన విధులు నిధులు అధికారాలు లేకుండా ఇబ్బందులు పడుతున్నారని ఈ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ ప్రధాన కార్యదర్శి కొత్తపు ముని రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో ఇద్దరకంటే ఎక్కువ పిల్లల నియమావళిని సవరించాలని పిల్లలు ఎంతమంది ఉన్నా ఎన్నికల్లో పోటీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క రకంగా ఉన్నదని చాలా రాష్ట్రాల్లో ఈ పిల్లల నిబంధనలు లేవని ఈ సందర్భంగా తెలిపారు. కర్ణాటక పంచాయతీరాజ్ వార్డ్ మెంబర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి మరియు అఖిలభారత పంచాయతీ పరిషత్ జాతీయ కార్యదర్శి ఏయం చలపతి మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో గతంలోని సమస్యల పట్ల మేము ట్రైనింగ్ లు కూడా ఇప్పించాము సర్పంచులు కి, వార్డు మెంబర్లకు, ఉప సర్పంచ్ లకు గౌరవ వేతనాలు కూడా పెంచే విధంగా కృషి చేసినామని తెలిపారు పంచాయతీ పరిషత్ బలోపేతం చేసే విధంగా కృషి చేస్తానని కూడా తెలిపారు పరిషత్ కార్యదర్శి, దాడి ఎరుకు నాయుడు, సంయుక్త కార్యదర్శి గోళ్ళ మల్యాద్రి నాయుడు తమ అభిప్రాయాలను కూడా సుదీర్ఘంగా తెలిపారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించినారు.

తీర్మానాలు

1- భారత ప్రభుత్వం మరియు రాష్ట్రాలు ప్రాధాన్యతపై అధికారాలు/ విధులను మూర్తి మరియు ప్రభావవంతంగా పంపిణీ చేసేలా చూడాలి.

2- బలమైన శాసనసభ ఫ్రేమ్ వర్క్ ద్వారా ఫంక్షన్ల డెవల్యూషన్.

3- జిల్లా పంచాయతీ టజిల్లా పరిషత్ఊతో ఆఖీఆంల ప్రగతిశీల విలీనం

4- రాష్ట్ర మరియు కేంద్ర రాజ్యాంగ బాధ్యత ట243-1ఊ ఎన్నికైన స్థానిక సంస్థల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కలిసి పని చేయాలి.

5- గ్రామసభ/వార్డు సభల అర్థవంతమైన సాధికారత, ప్రత్యేక మహిళా టమహిళలఊ సభ సమావేశాల ఏర్పాటుచేయాలి

6- ప్రతి శ్రేణి మరియు మునిసిపాలిటీలలో పంచవర్ష దృక్పథ ప్రణాళిక మరియు వార్షిక ప్రణాళికల తయారీ మరియు ఆఖఅ టజిల్లా ప్రణాళికా సంఘంఊ ద్వారా ఏకీకరణ.

6- ఆర్థికాభివృద్ధి మరియు సామాజిక న్యాయం మరియు 11వ షెడ్యూల్‌కు సంబంధించిన విషయాలపై అప్పగించబడిన కార్యక్రమాలను అమలు చేయడానికి ఖఖీఎలు.

7- ఖఖాం యొక్క నిబంధనలను అమలు చేయడానికి టైమ్ బౌండ్ ఫ్రేమ్ వర్క్ ఉండాలి

8-ఎస్సీ/ఎస్టీలకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలి.

9-పంచాయతీ నివేదికల వార్షిక స్థితిని రాష్ట్రవ్యాప్తంగా పోల్చదగినదిగా చేయడం.

10-ఫండ్ ఫ్లో కంటే ఖఖీఎల ద్వారా ఫండ్ మేనేజ్‌మెంట్ మరియు ఫండ్ ట్రాకింగ్‌పై దృష్టి పెట్టండి.

11 - గ్రామ పంచాయతీ స్థాయిలో మరియు ఉన్నత స్థాయి ఖఖీఎల వద్ద సామాజిక తనిఖీని తప్పనిసరిగా చేపట్టాలి.

12- నిరంతర ప్రక్రియలో జాతీయ మరియు రాష్ట్ర మరియు స్టాండింగ్ కమిటీ సభ్యులతో సహా అన్ని స్థాయిలలో ఖఖీఎ కార్యనిర్వాహకులు మరియు ఎన్నికైన ప్రతినిధులందరికీ శిక్షణ.

వివిధ రాష్ట్రాల స్థానిక సంస్థల ప్రతినిధులను కర్ణాటక రాష్ట్ర సంస్కృతి ప్రకారం శాలువాతో పూల దండలుతో మైసూర్ పేటా తో పాటు ఏ ఏం చలపతి మరియు కర్ణాటక సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పంచాయతీ పరిషత్( న్యూఢిల్లీ) సెక్రెటరీ జనరల్, ఉ కేంద్ర పంచాయతి రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మాజీ ఎక్స్పర్ట్ కమిటీ మెంబర్ ఎస్ఎస్ విజయ మిశ్రా, అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, కర్ణాటక గ్రామపంచాయతీ వార్డు మెంబర్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ మరియు అఖిలభారత పంచాయతీ పరిషత్ కార్యదర్శి ఏ ఏం చలపతి, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపు మునిరెడ్డి, కార్యదర్శి దాడి ఎరుక నాయుడు, సంయుక్త కార్యదర్శి గోళ్ళ మాల్యాద్రి నాయుడు, అనకాపల్లి జిల్లా పరవాడ మండల రావాడ గ్రామ పంచాయతీ సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు, వివిధ రాష్ట్రాల సర్పంచులు నేత్ర, అనంతరాజు, వార్డు మెంబర్ రంగమ్మ, సంఘ సేవకులు,మాలేంపాటి జితేంద్ర, జే అమర్ శేషేంద్ర తదితరులు పాల్గొన్నారు

# గతంలో పేదలు ఆడబిడ్డల పెళ్లి చేయాలంటే అప్పులు చేయాల్సి వచ్చేది : మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 25: గతంలో కల్యాణ లక్ష్మి పథకం లేదు. ఆడబిడ్డల పెళ్లి చేయాలంటే అప్పు చేయాల్సిందే. ఆస్తులు అమ్ముకోవాల్సిందే అనే విధంగా పరిస్థితి ఉండేది. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదింటి ఆడ బిడ్డల పెళ్లిళ్ల కోసం రూ.1,01,116 సాయంగా అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందనిదని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హన్వాడ మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు.

గతంలో కనీసం మంచినీళ్లు కూడా లభించే పరిస్థితి లేదు. ఇప్పుడు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి శుద్ధమైన కృష్ణా జలాలను అందిస్తున్నాం. ఒకప్పుడు వ్యవసాయానికి మూడు గంటల కరెంటు గగనంగా ఉండేది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయానికి మూడు గంటలకు కరెంటు మాత్రమే ఇచ్చి అన్నదాతను ఆగం చేశారు. నేడు అన్నదాత సంక్షేమం కోసం 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు.

గతంలో రైతు అనుకోకుండా మరణిస్తే కనీసం ఒక రూపాయి పరిహారం కూడా లభించేది కాదు. ఇప్పుడు అనుకోకుండా రైతు మరణిస్తే రూ.5 లక్షల రైతు బీమా అందించి ఆదుకుంటున్నామని పేర్కొన్నారు. అభివృద్ధిపై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజు, తాసిల్దార్ కిష్టానాయక్, జెడ్పీటీసీ విజయనిర్మల, వైస్ ఎంపీపీ లక్ష్మీ మోహన్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్, జిల్లా రైతుబంధు సమితి డైరెక్టర్ కొండ లక్ష్మయ్య, మండల కో ఆప్షన్ సభ్యుడు మన్నన్, ఎంపీడీవో ధనుంజయ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు బాలా గౌడ్, సర్పంచ్ రేవతి సత్యం, ఎంపీటీసీ యాదయ్య, జంబులయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కొడకండ్లలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి



జనగామ, సెప్టెంబర్ 25: అందరి సంక్షేమమే ధ్యేయంగా ఆలోచించి పనిచేస్తున్న పార్టీగా బీఆర్ఎస్ చరిత్రలో నిలిచిపోతుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సైనికుల లాంటి కార్యకర్తల కోసం బీమా చేసి, ఆ కుటుంబాలను ఆదుకుంటున్న పార్టీ కూడా బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు. అనుభవం గల సీఎం కేసీఆర్ అధ్యక్షతన, కేటీఆర్ లాంటి యువ నాయకత్వంలో నడుస్తున్న పార్టీకి ప్రజల అండదండలు కూడా మెండుగా ఉన్నాయన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో స్వరాష్ట్రాన్ని కేసీఆర్ మరోసారి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ ఎన్నికల్లో చిల్లర రాజకీయాలు చేస్తున్న ప్రతిపక్షాలకు డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయమన్నారు. అనంతరం కాంగ్రెస్ నుంచి కొడకండ్ల మాజీ ఎంపీటీసీ మస్రం సువర్ణ మోహన్ మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపిస్తా

### -బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీ నరసింహా రావు
### -గౌడ్ కులస్తులతో 'చల్మెడ' ఆత్మీయ సమ్మేళనం

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 25:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ, సెప్టెంబర్ 25: వేములవాడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపిస్తానని బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీ నరసింహా రావు అన్నారు. సోమవారం విలీన గ్రామమైన కోనాయపల్లి 13వ వార్డులోని ఎల్లమ్మ ఆలయం వద్ద గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో లక్ష్మీ నరసింహా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో వేములవాడ నియోజకవర్గ ప్రజలకు తన వంతు సేవలు అందించేందుకు ముందుకు వస్తున్నానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఇప్పటికే వేములవాడ ఎంతో అభివృద్ధి చెందిందని, వేములవాడ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో ముందుకువస్తున్నానని అన్నారు. అంతకుముందు కార్యక్రమంలో భాగంగా కోనాయపల్లికి చేరుకున్న చల్మెడ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గౌడ సంఘం నాయకులు చల్మెడని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నిమ్మిశెట్టి విజయ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతోత్సవాన్ని విజయవంతం చేయాలి-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి, సెప్టెంబర్ 25 (నేటి నిజం ప్రతినిధి) ఈనెల 27న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సోమవారం నాడు ఒక ప్రకటనలో కోరారు.

సంగారెడ్డి పట్టణం లోని ఫల పరిశోధన కేంద్రం వద్ద గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి 27న(బుధవారం) ఉదయం 10:30 గంటలకు పుష్పమాలంకరణ గావిస్తారని, అనంతరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు.

ఇట్టి జయంతోత్సవంలో అన్ని వర్గాల ప్రజలు, అధికారులు ఉద్యోగులు, విద్యార్థులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

